జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 5 జూన్ 2026 పేజీలు : 14






2 లో..

## సమస్యల పరిష్కారానికి వార్డు సభలు

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ జూన్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గురువారం చండూరు మండలం, బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్బంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పర్యావరణ వారోత్సవం లో భాగంగా జూన్ 12 వరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ...మిగతా 5లో





## చెరువు ఆక్రమణలపై అధికారుల
# ఉమ్మడి తనిఖీ!

- పాలకవర్గం, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు రంగంలోకి యంత్రాంగం
- దేవలమ్మ నాగారం చెరువులో అక్రమ మట్టి తొలగింపునకు ఆదేశం
- ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధారణకు సర్వే ప్రారంభం

**చౌటుప్పల్, జూన్ 4 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దేవలమ్మ నాగారం చెరువు రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. చెరువులో నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని నింపుతున్న ఉదంతంపై గురువారం నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ డీఈఈ వెంకటరమణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రాం రెడ్డి క్షేత్రస్థాయిలో ఉమ్మడి పరిశీలన జరిపారు.



2

## సుబ్బారావు మరణం హక్కుల
# ఉద్యమానికి తీరని లోటు
# - ఎమ్మెల్సీ కోదండరాం

2 లో..






## కెనాల్ లైనింగ్ పనుల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

10

# సమస్యల పరిష్కారానికి వార్డు సభలు

**– మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**



**హాలియా,జూన్4(ప్రజా జ్యోతి)**

పట్టణ ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపాలిటీలో గురువారం 1,2,3 వార్డుల ప్రత్యేక సభలను చైర్మన్ అధ్యక్షతన హాలియా పబ్లిక్ స్కూల్ లో నిర్వహించారు.ప్రజలు తమ వార్డులోని ప్రతి ఒక్క సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సంబంధిత వార్డు ఆఫీసర్లకు లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందించాలని సూచించారు.సభలో పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిర్మూలన,ఘన వ్యర్థాలు, వర్షపు నీటి సంరక్షణ,ఇందిరమ్మ ఇళ్ల పథకంపై అవగాహన కల్పించారు.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,ఏవో వెంకన్న,పట్టణ ప్రముఖులు , స్వయం సహాయక సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారావు మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటు - ఎమ్మెల్సీ కోదండరాం

**మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):**

జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడిన సుబ్బారావు మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటు అని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. కోదండరాం అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నూరి సుబ్బారావు పార్థివదేహాన్ని గురువారం మిర్యాలగూడలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా నిర్భయంగా ప్రశ్నిస్తూ, బాధితుల పక్షాన నిలబడిన నిబద్ధత కలిగిన ఉద్యమకారుడు సుబ్బారావు అని కొనియాడారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క సుబ్బారావు మృతి సందర్భంగా సందేశాన్ని పంపారు. అరుదైన ప్రజా నాయకుడు సుబ్బారావు అని అన్నారు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం కోసం ఆయన చేసిన కృషి అనుసరణీయమన్నారు. ఎన్నో వేదికల్లో ఆయనతో కలిసి పనిచేసిన తమ అనుభవాలను గుర్తు చేసుకుంటున్నామని ఆయన మరణం హక్కుల పోరాటానికి తీరని లోటని వెల్లడించారు. వారి వెంట పలు ప్రజా సంఘాల నాయకులు ఉద్యమకారులు, జర్నలిస్టులు ఉన్నారు.



# చెరువు ఆక్రమణలపై అధికారుల ఉమ్మడి తనిఖీ!

**– పాలకవర్గం, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు రంగంలోకి యంత్రాంగం**

**– దేవలమ్మ నాగారం చెరువులో అక్రమ మట్టి తొలగింపునకు ఆదేశం**

**– ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధారణకు సర్వే ప్రారంభం**





**చౌటుప్పల్, జూన్ 4 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దేవలమ్మ నాగారం చెరువు రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. చెరువులో నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని నింపుతున్న ఉదంతంపై గురువారం నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ డీఈఈ వెంకటరమణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రాం రెడ్డి క్షేత్రస్థాయిలో ఉమ్మడి పరిశీలన జరిపారు.



ప్రజాజ్యోతి

03 Jun 2026 - Page 11

**అక్రమార్కుల 'మట్టి' ఆటలు.. అధికారుల 'గుడ్డి' మద్దతు!**

– పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు

– ఆక్రమణల తీరును పరిశీలించిన సర్పంచ్, పాలకవర్గం

– కట్ట తెగితే గ్రామానికే ముంపు ముప్పు: సురుగు శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్ , జూన్ 2 (ప్రజా జ్యోతి ):

**– ఫిర్యాదు అందిన వెంటనే కదిలిన అధికారులు**

చెరువులో పెద్ద ఎత్తున మట్టిని నింపుతూ, సహజ వనరులను దెబ్బతీస్తున్నారంటూ స్థానిక గ్రామస్థులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంపదను కాపాడాలని కోరుతూ వారు అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఉమ్మడిగా రంగంలోకి దిగి ఆక్రమణల నిరోధానికి చర్యలు చేపట్టారు.

**– పోసిన మట్టి తొలగింపునకు ఆదేశం**

అక్రమంగా మట్టి భర్తీ చేసిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించిన అధికారులు, నిబంధనలను ఉల్లంఘించి చెరువులో పోసిన మట్టిని తక్షణమే అక్కడి నుంచి తొలగించాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ప్రభుత్వ ఆధీనంలోని చెరువు భూములను ఒక్క గజం కూడా ఆక్రమించకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**– ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధారణకు సర్వే**

చెరువు భూముల శాశ్వత పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇందులో భాగంగానే మండల సర్వేయర్ మురళీధర్ ఆధ్వర్యంలో చెరువు పూర్తి నీటి మట్టం పరిధిని, అధికారిక సరిహద్దులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల సర్వేయర్ మురళీధర్, ఇరిగేషన్ ఏఈఈ పృథ్వీ, పంచాయతీ పాలకవర్గ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం లేదని ఎంపీడీవోకు వినతి

నాంపల్లి, జూన్ 04(ప్రజా జ్యోతి):మండలంలోని చిట్టెంపాడు గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అది ముమ్మాటికీ తప్పుడు ప్రచారమేనని చిట్టంపాడ్ గ్రామ సర్పంచ్ కోరె దేవేంద్ర సైదులు అన్నారు .గ్రామ పంచాయతీలో జరిగిన పనులకు ఎంతవరకు ఖర్చు అయ్యాయో, అంతవరకే బిల్లులు చెల్లించబడ్డాయని వారు తెలిపారు. కొందరు కావాలనే పాలకవర్గ సభ్యులు కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేశారంటూ తప్పుడు ప్రచారాన్ని సృష్టించారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తూ, పంచాయతీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ నాంపల్లి ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.



# ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఓరుగంటి ప్రభాకర్



కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన సీనియర్ నాయకుడు ఓరుగంటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్ర కమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ నియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, జిల్లా మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు, మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పేరుకే చలివేంద్రం... కుండలు లేవు, నీళ్లు లేవు

మునగాల జూన్ 04 (ప్రజాజ్యోతి):-




మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ద్వారం ఎదురుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రస్తుతం పేరుకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, రోగులు, వారి సహాయకులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. చలివేంద్రంలో తాగునీటిని నిల్వ ఉంచేందుకు అవసరమైన కుండలు లేకపోవడంతో పాటు, నీటి సరఫరా కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు, వారి బంధువులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. ఎండ వేడిమి కారణంగా వారు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం మాత్రం నిరుపయోగంగా మారింది. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో చలివేంద్రంలో నిరంతరం చల్లటి తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి ఇలా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కుండలు ఏర్పాటు చేసి, తాగునీటి సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# మూగబోయిన హక్కుల గొంతుక...!

## మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు మృతి

### నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు



మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):

ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన గురువుగా... స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవ హక్కుల కోసం జీవితమంతా పోరాడిన హక్కుల నేత,ప్రజాస్వామిక గొంతుక సుబ్బారావు సార్ గా సుపరిచితులైన పొన్నూరు సుబ్బారావు (92) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. 1956 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని అమరావతిలో జన్మించిన సుబ్బారావు 1956లో మిర్యాలగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా నియామకమై 1971లో ఇంగ్లీష్ లెక్చరర్ గా ప్రమోషన్ పొందారు. కాంగ్రెస్ కురువృద్ధులు కుందూరు జానారెడ్డి లాంటి ఎందరికో విద్యాభ్యాసం చేసిన సుబ్బారావు 1982లో స్వచ్ఛందంగా పదవీ విరమణ పొంది, చైతన్య పాఠశాల పేరిట విద్యాబోధన చేపట్టారు. భౌతిక హేతువాద దృక్పథంతో, మార్క్సిస్ట్ భావజాలంతో మిర్యాలగూడ ప్రాంతంలో ప్రజాస్వామిక ఉద్యమంలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి అందరికీ సుబ్బారావు సార్ గా సుపరిచితుడయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడిగా, అనంతరం 2005 నుండి మానవ హక్కుల




ఆయన మరణంతో హక్కుల గొంతుక మూగబోయినట్లు అయింది.



పోరాటంలో కొనసాగుతూ ఆజమ్ అలీ, బాలగోపాల్ ల సారధ్యంలో రెండున్నర దశాబ్దాలుగా పౌరహక్కుల, మానవ హక్కుల వేదిక లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రజల పక్షాన హక్కుల గొంతుకగా నిలబడి అనేక సమస్యలపై పోరాడి తన గొంతుకను వినిపించిన ఘనత సుబ్బారావు ది.

ప్రముఖుల పరామర్శ :-

పట్టణంలోని శాంతినగర్ లోని ఆయన నివాసంలో ఉంచిన మానవ హక్కుల వేదిక నాయకుడు సుబ్బారావు పార్థివ దేహాన్ని ప్రభుత్వ చీఫ్ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ప్రముఖ కవి వరవరరావు, ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న, మానవ హక్కులనేత జీవన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మానవ హక్కుల వేదిక నాయకులు గురవయ్య, మోహన్, విద్యావంతుల వేదిక నాయకుడు అంబటి నాగయ్య, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, మరో గ్రంథాలయ ఉద్యమనేత కస్తూరి ప్రభాకర్, ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో ఉన్న తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఫోన్ లో సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆశ్రిత కేఫ్ ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి..

## నగర ప్రజలకు అందుబాటులోకి ఆశ్రిత కేఫ్..

### 32వ డివిజన్‌లో అస్రిత కేఫ్ ప్రారంభం -- ప్రజలకు అందుబాటులో సేవలు..

నల్గొండ,టౌన్ జూన్ 4, (ప్రజా జ్యోతి ): నల్గొండ పట్టణ కేంద్రంలోని 32వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రిత కేఫ్ ను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభించారు. మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కేఫ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మేయర్, వ్యాపార సంస్థలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పట్టణంలో యువ పారిశ్రామికవేత్తలు కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కేఫ్ నిర్వాహకులు మేయర్‌కు స్వాగతం పలికి, ప్రారంభోత్సవానికి హాజరైనందుకు మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఫ్ ప్రారంభోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కయుం బేగ్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తమ్మర వాగును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

### వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు

### జేసీబీలతో చెత్త తొలగింపు పనుల ప్రారంభం

**కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి):**



కోదాడ మున్సిపల్ పరిధిలో ప్రవహిస్తున్న తమ్మర వాగు కారణంగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో తమ్మర వాగు ఉప్పొంగి పలు కాలనీల్లోకి వరద నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ నర్సయ్య కలిసి తమ్మర వాగును గురువారం పరిశీలించారు. వాగులో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి, కలుపు మొక్కలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయని గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. జేసీబీల సహాయంతో వాగులోని చెత్తను తొలగించే పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా, నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సూర్య నారాయణ కమిషనర్ రమాదేవి లుమాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా వర్షాకాలానికి ముందే వాగుల శుభ్రత పనులు చేపడుతున్నామని చెప్పారు. ఎర్నేని వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కౌన్సిలర్ నర్సయ్య స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ్మర వాగు పరిసరాల్లో మరిన్ని అభివృద్ధి, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు కమిషన్ వార్డ్ కౌన్సిలర్ నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెల కృష్ణారావు ,చావా హరినాథ్, ధన మూర్తి ఉన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిది

### -14 వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్

### -బాధితులకు 60 వేల రూపాయలు చెక్కు అందజేత



**హుజూర్ నగర్ జూన్ 04 (ప్రజా జ్యోతి)**

అనారోగ్య కారణాలతో బాధపడుతున్న నిరుపేదలకు పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని 14 వ వార్డు ఇన్చార్జ్ కోల్లపూడి యోహాను అన్నారు. గురువారం 14 వ వార్డు కు చెందిన వడ్లానపు అంజమ్మ కు సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో వడ్లానపు కొండలు, పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, కోల్లపూడి కాంతయ్య, లచ్చిమల సైదులు, ముప్వ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధి కి సిబ్బంది కృషి చేయాలి -ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

### మిర్యాలగూడ ఆర్టీసీ డిపో తనిఖీ

### అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏం డి కి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వినతి

**మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):**

ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ బస్ డిపో ని సందర్శించి తనిఖీ చేశారు. డిపో పరిసరాలతో పాటు గ్యారేజి ని పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. డిపో అభివృద్ధి కి అవసరం అయిన అంశాలను అధికారులు,సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎం డీ నాగిరెడ్డి ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ( బి ఎల్ ఆర్ ) మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా నియోజకవర్గ కేంద్రమైన మిర్యాలగూడ డిపో పరిధిలో ఉన్న 5 మండలాలు మాడుగుల పల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. విద్య ఉద్యోగ వ్యాపార ఉపాధి పనులపై నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారని ప్రస్తుతం కొన్ని గ్రామాలకే బస్సులు వెళుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏం.డి.ద్రుష్టి కి తీసుకెళ్లారు. అదేవిదంగా అన్ని గ్రామాల నుంచి మిర్యాలగూడ కి ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో బస్సులు నడపాలని మిర్యాలగూడ బస్టాండ్ ని డిజిటల్ బస్టాండ్ గా ఆధునికరించాలని, అన్ని సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎండి నాగిరెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆర్టీసీ ఆర్ ఏం జాన్ రెడ్డి, మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్ రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి

### – జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు

హాలియా,జూన్4(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని నల్గొండ జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు సూచించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం చింతగూడెం గ్రామసభకు మండల ప్రత్యేక అధికారి డిఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పారిశుధ్యం పంట మార్పిడి విద్యుత్ వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన గ్రామ ప్రజలకు కల్పించారు.ప్రభుత్వం పాఠశాలల




బలోపేతం కోసం గ్రామ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి,సర్పంచ్ అంజయ్య,ఎంఈఓముచ్చర్ల శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య,గ్రామసభ ఇంచార్జ్,సెక్రటరీ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గడ్డివాములు దగ్ధం



**గరిడేపల్లి,జూన్ 04(ప్రజా జ్యోతి):**

గడ్డివాములు దగ్ధమైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడెల్లి శ్రీను,భిక్షం, మట్టయ్య,మామిడి మట్టయ్య లకు చెందిన 40 ఎకరాల గడ్డి వాములు మంటలో కాలి బూడిదయ్యాయి.దీంతో సుమారు రెండు లక్షల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఈపిఎల్ స్టోన్ క్రషర్ యాజమాన్యం,అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.వారి వేగవంతమైన చర్యలతో పెద్ద ప్రమాదం తప్పింది.పశువుల మేత కోసం నిల్వ ఉంచిన గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నష్టాన్ని పరిశీలించి బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా నామలింగయ్య.



**నాగార్జునసాగర్ జూన్ 4 ప్రజా జ్యోతి**

టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ తోపాటు, యూనియన్ అనుబంధ కమిటీ అయిన నల్లగొండ ప్రెస్ క్లబ్ లో పలువురు సంఘం నాయకులకు నియామకపు,ఉత్తర్వులు జారీ చేశారు,టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి నియామకాల గురించి ఒక ప్రకటన విడుదల చేశారు,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుని గా హాలియా కు చెందిన వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా నామ లింగయ్య,హాలియా మండల అధ్యక్షునిగా సముద్రాల దామోదర్,ప్రధాన కార్యదర్శిగా ఎండి కరీం ల నియమస్తూ టియుడబ్ల్యూజే నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):**



మండుతున్న ఎండలకు మరో వ్యక్తి మృతి చెందాడు. పట్టణంలోని శాంతినగర్ కు చెందిన రాపోలు పుల్లారావు (47) వడదెబ్బతో బుధవారం రాత్రి చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పేదవాడైన పుల్లారావు అద్దె ఇంట్లో ఉంటూ గుమస్తాగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెరిగిన ఉష్ణోగ్రతలతో వడదెబ్బతో తీవ్ర అస్వస్థకు గురై పుల్లారావు భార్య రజిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు. పుల్లారావు మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, పూట గడవడం కష్టంగా మారిందని, మానవతా దృక్పథంతో ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు వేడుకుంటున్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్తను వీధుల్లో వేయకుండా ప్రత్యేక చెత్త బుట్టలను ఏర్పాటు చేశామని, గ్రామం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ పురస్కారాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామంలోని బోర్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో అర్హులకు ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని తెలిపారు. రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే సర్వే నిర్వహించి స్థలాలు పరిశీలించమన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ








ఇళ్ల నిర్మాణానికి రూ.1 లక్ష రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ఇంటర్, డిగ్రీ స్థాయిలో విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలు, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, స్వయం ఉపాధి చేపట్టాలనుకునే మహిళా సంఘాలకు రుణాలు అందిస్తామని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే కందులు, పెసర్లు, మినుములు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించి డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టవచ్చున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, తాగునీటి నాణ్యతను విలేజ్ వాటర్ లెవల్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చితే రూ.5 వేల జరిమానా, ఇతరుల పంటలకు నష్టం కలిగించేలా కాల్చితే రూ.25 వేల జరిమానా విధిస్తామని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ గ్రామపంచాయతీకి 500 ప్లేట్లు, 500 గ్లాసులను విరాళంగా అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇంకుడు గుంతలను నర్సరీలను పరిశీలించి తల్లి పేరుతో రావి మొక్కను నాటారు. ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వ్యవసాయ, హార్టికల్చర్, ఆరోగ్యశాఖ అధికారులతో వానాకాలంలో ఎలాంటి పంటలు వేయాలి....? ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శంకర్ నాయక్, తహసిల్దార్ రవికాంత్ శర్మ, ఎంపీడీవో బండారు యాదగిరి, ఇంచార్జ్ ఎం పి ఓ, కార్యదర్శి కోటి, అగ్రికల్చర్ డివిజన్ ఏడి వేణుగోపాల్, సర్పంచ్ బోయపల్లి సునీత, శ్రీను, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మురికి కాలువలు శుభ్రం చేయాలి

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్



**ఆలేరు జూన్ 4 ప్రజా జ్యోతి**

జల్ భగీరథ పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణం మురికి కాల్వలను శుభ్రం చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండో వార్డు మూడో వార్డుల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి సరఫరా మరియు నిర్వహణ నీరు నిల్వ ప్రాంతాల నివారణ పారిశుద్ధ్యం రోడ్ల నిర్వహణ వీధి దీపాలు మొక్కలు మరియు పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలు ఫిర్యాదుల పరిష్కారం అంటే అంశాలను చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, శివ, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మేనేజర్ జగన్మోహన్, బాబు రాజు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగిని యాతాకుల లక్ష్మి మృతి బాధాకరం.. శాకుమూడి అప్పారావు



**మునగాల జూన్ 04 (ప్రజాజ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగిని యాతాకుల లక్ష్మి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె మృత దేహానికి విశ్రాంత ఉద్యోగులు శాఖమూడి అప్పారావు, సంజీవరావు లు పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శాఖమూరి అప్పారావు మాట్లాడుతూ, ఇటీవల మండల కేంద్రంలో నిర్మించిన పెన్షనర్ల భవనంకు తన వంతు సహాయ సహకారాలు అందించి విశ్రాంతి ఉద్యోగులకు తోడుగా నిలిచారని అన్నారు. వారి మృతి చాలా బాధాకరమని వారి మృతికి విశ్రాంత పెన్షనర్ల తరఫున ప్రగాఢ సానుభూతి అని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ లంజపల్లి శ్రీను మాదిగ, ఆర్.ఎం.పి వైద్యులు ఇరుకు శ్రీను, కోట ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జె, ఐజేయు నల్లగొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక..

**నల్లగొండ డివిజన్ ఉపాధ్యక్షులుగా తెల్గమళ్ల దశరథ.**

నల్గొండ మే 4,(ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే,ఐజెయు, జిల్లా మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు విరాహతాళి,రాష్ట్ర కార్యదర్శి రామనారాయణ,జిల్లా అధ్యక్షుడు, గార్లపాటి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి పులిమామిడి మహేందర్రెడ్డి,ల సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ డివిజన్ టీయూడబ్ల్యూజే ఐ జె యు అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి), ఉపాధ్యక్షులుగా ఉయ్యాల లింగయ్య (ఆంధ్రప్రభ), చింత యాదగిరి (లోకల్ గైడ్ తెలంగాణ), తెల్గమళ్ల దశరథ (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శిగా కత్తుల యాదయ్య (ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శులుగా సయ్యద్ (మనం),కట్ట సుధాకర్ (ఈనాడు),కోశాధికారిగా సోమచంద్రశేఖర్ (మన సాక్షి),ల తో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైననూతన కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు విరాహతాళి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులుఅభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘ పటిష్టత తో పాటు జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పోరాడుతామన్నారు, అలాగే జర్నలిస్టుల ఐక్యత కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తామన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

**ఆలేరు జూన్ 4 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన యాదమ్మ కూతుర్ నీ టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం పరామర్శించే 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధారాణి, ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, బిక్షపతి మస్తాన్ లక్ష్మయ్య బాలస్వామి కిష్టయ్య మల్లేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభకు దక్కిన గౌరవం..

**యువ అథ్లెట్ కు ఆర్థిక సాయం**

**యాభై వేల చెక్ అందించిన ఉపాధ్యాయులు**

**దాతలకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**నూతనకల్... జూన్ 04, ప్రజాజ్యోతి:-**

ప్రతిభావంతురాలైన పేద విద్యార్థిని ప్రోత్సహించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు ముందుకు వచ్చారు.. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన అథ్లెట్ మరిపెల్లి ఉమకు ప్రభుత్వ ఉపాద్యాయు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు.. ఈ మేరకు ఎంపీపీఎస్ లింగంపల్లి మాజీ స్కూల్ ఉపాధ్యాయులు మన్నూరి నాగన్న మాట్లాడుతూ.. కడు పేదరికంలో పుట్టినా, అసాధారణ ప్రతిభతో జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశం గర్వపడేలా చేస్తూ జిల్లాకు, మండలానికి తమ గ్రామానికి ఎంతో కీర్తి తెచ్చిందని ఉమను కొడియాడారు.. ఖరీదైన కోచింగ్, డైట్ ఖర్చుల కోసం ఈ మొత్తం ఎంతో దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు.. చిన్నతనంలో తన వద్ద చదువుకున్న విద్యార్థిని అథ్లెట్ లో ఎంతో ప్రతిభను కనబరిచిందని, ఆర్దికంగా వెనకబడిన కుటుంబం కావడంతో చిన్నారికి ఆర్థికంగా సహాయం అందించడానికి దాతలు ముందుకు రావాల్నని తాను దాతలను కోరినట్టు తెలిపారు.. దీంతో జిల్లాలోని ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, దాతలు స్పందించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.. ఈ మేరకు విద్యార్దినికి రూ. 55,716 విరాళాలు సేకరించి, చెక్కు రూపంలో అందజేసినట్టు పేర్కొన్నారు.. ఆర్థిక ఇబ్బందుల వల్ల మన ప్రాంతానికి చెందిన ఒక గొప్ప ప్రతిభ ఇక్కడే ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టినామన్నారు.. వాట్సప్ గ్రూప్ లో తాను పెట్టిన మెసేజ్ కు స్పందించి ఉమ విజయ ప్రయాణానికి మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.. సమాజం పట్ల, తోటి వారి పట్ల, విద్యార్దుల పట్ల ఉపాధ్యాయ లోకానికి ఉన్న నిబద్ధతకు, మానవత్వానికి ఈ సంఘటనే నిదర్శనం అని ఆయన కొనియాడారు మన్నూరి నాగన్న..

**అథ్లెట్ కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు:**

ఆర్థిక సాయం అందుకున్న అనంతరం అథ్లెట్ మరిపెల్లి ఉమ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. పేద క్రీడాకారిణిని గుర్తించి, ఇంత పెద్ద మొత్తంలో సాయం చేసిన ఉపాధ్యాయులకు, పెద్దలకు జీవితాంతం రుణపడి ఉంటామని, తమ కూతురు ముమ్ముందు మరిన్ని పతకాలు సాధించి దేశానికి, తమ ప్రాంతానికి మంచి పేరు తెస్తుందని ఈ సందర్భంగా వారు నమ్మకం వ్యక్తం



చేశారు. ఈ మేరకు లింగంపల్లి గ్రామానికి చెందిన మరిపెల్లి ఉమ అథ్లెట్ లో అసాదారణ ప్రతిభను కనబరిచేతందుకు సహకరించిన వారందరికి తమ కుటుంబం తరుఫున కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో లింగంపల్లి పూర్వ ఉపాధ్యాయులు రామకృష్ణ, పరమేష్ లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ ఆదేశాలు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం భూదాన్ పోచంపల్లి పురపాలక సంఘం 3వ వార్డు రేవనపల్లిలో స్థానిక వార్డు కౌన్సిలర్ రావుల జంగయ్య అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ డి. అంజన్ రెడ్డి హాజరయ్యారు. సభలో అదనపు కలెక్టర్ వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చించారు. ముఖ్యంగా పోచంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల ప్రవర్తన, రోగులకు అందుతున్న సేవలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత వైద్య సిబ్బందిని పిలిపించి తగు సూచనలు చేశారు. అలాగే రేవనపల్లిలో విద్యుత్ సరఫరా సమస్యలపై చర్చించి, వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వార్డు ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో చేనేత వైభవం.. "100 స్టాల్స్‌తో యాదాద్రి ఎక్స్‌పో"

**5 నుంచి 7వ తేదీ వరకు ఎగ్జిబిషన్**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ చేనేత సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన యాదాద్రి-భువనగిరి జిల్లా కళా వైభవం ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్న ప్రత్యేక ప్రదర్శనలో ఆవిష్కృతం కానుంది. జిల్లాకు చెందిన నేత కార్మికులు, హస్తకళాకారులు తయారు చేసిన అసలైన చేనేత వస్త్రాలు, పోచంపల్లి చీరలు, ఆధునిక దుస్తులు, హస్తకళ ఉత్పత్తులు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయి.

మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో 100కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. సందర్శకులు నేత కార్మికుల నుంచి నేరుగా వస్త్రాలను కొనుగోలు చేయడంతో పాటు, సంప్రదాయ మగ్గాల ప్రత్యక్ష ప్రదర్శనలు, టై-అండ్-డై నైపుణ్యాల ప్రదర్శనలు వీక్షించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా యాదాద్రి-భువనగిరి జిల్లాకు చెందిన ప్రత్యేక వంటకాలను కూడా ఆస్వాదించవచ్చు.

ఈ కార్యక్రమం కేవలం చేనేత ఉత్పత్తుల విక్రయాలకే పరిమితం కాకుండా, పోచంపల్లి మరియు యాదాద్రి-భువనగిరి జిల్లాలోని పర్యాటక, సాంస్కృతిక విశిష్టతలను నగరవాసులకు పరిచయం చేసే వేదికగా నిలవనుంది. హైదరాబాద్‌కు కేవలం రెండు గంటల ప్రయాణ దూరంలో ఉన్న పోచంపల్లిని సందర్శించేందుకు పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక సమాచారాన్ని అందించనున్నారు.

చేనేత ప్రేమికులు, పర్యాటకులు, కళాభిమానులకు ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.



# వివాదంలో గ్రామపంచాయతీ భవనం

**18 నెలలుగా ప్రారంభానికి నోచుకోని నూతన భవనం**

**రూ.20 లక్షలతో నిర్మాణం...**

**ఇంకా తాళాలే**

**బఫర్ జోన్ వివాదంతో నిలిచిన ప్రారంభోత్సవం**

**విచారణ నివేదిక కోసం ఎదురుచూపులు**

**చింతలపాలెం, జూన్ 4 (ప్రజా జ్యోతి) :**

పై చిత్రంలో ఉన్న ఈ భవనం చూశారా గ్రామ అభివృద్ధికి చిరునామాగా నిలవాల్సిన గుడిమల్కాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోక రాజకీయ వివాదాల మధ్య నలుగుతోంది. 18 నెలల క్రితమే అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భవనం ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. వివరాల్లోకెళ్తే చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామంలో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించారు. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం నూతన భవనాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకుంది దీంతో మరో పార్టీవారు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త పంచాయతీ భవనం కట్టిన ప్రాంతం వాగు బఫర్ జోన్ లో ఉందని, వరదలు వచ్చినప్పుడు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదే క్రమంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి అనుమతి ఇవ్వాలంటూ పాలకవర్గం కూడా వినతిపత్రం ఇచ్చింది. ఈ క్రమంలో విచారణ జరిపి పూర్తి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. విచారణ జరిపిన అధికారులు వాగు బఫర్ జోన్ లో లేదని నివేదిక ఇచ్చినట్లు సమాచారం. విచారణ జరిపిన నివేదిక ఇంకా జిల్లా అధికారులు చేరలేదని ప్రారంభోత్సవానికి అనుమతి ఇవ్వలేదు. అనుమతులు జాప్యం అవుతున్నాయంటూ పాలకవర్గం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతన భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసింది. దీంతో అధికారులు నూతన భవనానికి తాళాలు వేశారు. ఈ విషయంపై ప్రజా జ్యోతి ఎంపీఓ భూపాల్ రెడ్డి వివరణ కోరగా ప్రస్తుతం నూతన భవనం అంశం డిపిఓ పరిధిలో ఉందని డిపిఓ అనుమతులు ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవం చేసుకోవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం నూతన గ్రామపంచాయతీ భవనం ఎదుట సర్పంచ్ పోలినేడి నరసమ్మ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. పాలకవర్గంలో సర్పంచ్, కార్యదర్శితో పాటు ఐదుగురు మహిళా వార్డు సభ్యులు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాత గ్రామపంచాయతీ భవనంలో కనీస వసతులు, మరుగుదొడ్ల సౌకర్యాలు కూడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 18 నెలల క్రితమే అన్ని సౌకర్యాలతో నిర్మించిన నూతన భవనాన్ని రాజకీయ కారణాలతో ప్రారంభించకుండా




అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల కోసం అందుబాటులోకి తీసుకురావాలని, జిల్లా అధికారులు త్వరగా నిర్ణయం తీసుకుని వివాదానికి ముగింపు పలికి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు సభ

### మండల తాసిల్దార్ కేసి ప్రమీల పర్యవేక్షణలో

**పాలకీడు, జూన్ 4(ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని పాలకీడు గ్రామ పంచాయతీ ఆవరణలో. 99 రోజుల పాటు జరుగుతున్న. ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో బాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభ పాలకీడు మండల తాసిల్దార్ కేసి ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముందుగా తెలంగాణా జాతీయ గీతం ఆలపించారు. తదుపరి వివిధ శాఖల అధికారులు. రాబోయే రోజుల్లో. వచ్చే సీజనల్ వ్యాధులు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం. ప్రభుత్వ వైద్యం. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రత జల సంరక్షణ మొక్కల పెంపకం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు బీమా రక్షణ కలిగి ఉండాలని .పంట మార్పిడి . స్వల్పకాలిక వరి రకాలు పంటల వైవిధ్యకరణ కు సంబంధించిన అంశాలను. గ్రామ ప్రజలకు రైతులకు మహిళలకు అవగాహన కల్పించారు. తదుపరి గ్రామ సర్పంచ్ పల్లి సుజాత మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల పాటు జరిగిన పల్లె ప్రగతి- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. నూతనంగా గెలిచిన సర్పంచ్లకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ఇలా ప్రత్యేక గ్రామసభల ద్వారా అన్ని శాఖల అధికారులను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే వివిధ అంశాలను ప్రజలకు వివరించడం ద్వారా వారికి మంచి అవగాహన కలుగుతుందని. అందుకే గ్రామ ప్రజలు



ఇలాంటి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని. తద్వారా అధికారులు సూచించే సలహాలు సూచనలను పాటించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కేసి ప్రమీల, విద్య అధికారి ఇంజమూరి కాటయ్య, స్థానిక గ్రామ కార్యదర్శి రాజకుమార్, వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ లు. స్థానిక ఉపసర్పంచ్, మేకల లక్ష్మి, అంగన్వాడి టీచర్, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, తదితర అధికారులు రైతులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# హోరా..హోరీగా.. కోదాడ పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం ఎన్నిక

**ఓట్ల లెక్కింపు జాప్యంపొద్దు పోయిన తర్వాత తుది ఫలితం వెల్లడి**

**మెజార్టీ డైరెక్టర్ పదవులు కైవసం చేసుకున్న నాగేంద్రబాబు ప్యానల్**

**ప్రత్యర్థి మహేష్ ప్యానల్ లో మహేష్ ఒక్కడికే విజయం**

**చైర్మన్ ఎన్నిక రేపు**

**కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పెద్ద చెరువు మత్స్య సొసైటీ ఎన్నికలు పోలీసు బందోబస్తు మధ్య హోరాహోరీగా జరిగాయి. కోదాడ పెద్ద చెరువు సొసైటీలో 550 మంది సభ్యులు ఉన్నారు.కాగా 9 డైరెక్టర్ పదవులు ఉన్నాయి. కాగా ఒక పదవి ఏకగ్రీవం కాగా బుధవారం 8 డైరెక్టర్ పదవులకు ఎన్నికల అధికారులు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. సొసైటీ కి మహేష్ ప్యానల్, నాగేంద్రబాబు ప్యానల్ పోటీ పడగా నాగేంద్ర బాబు ప్యానెల్ లో నాగేంద్రబాబు తో పాటు 7 డైరెక్టర్ పదవులు కైవసం చేసుకున్నారు. ప్రత్యర్థిగా ఉన్న మహేష్ ప్యానెల్ లో మహేష్ తప్ప ఎవరు విజయం సాధించలేదు. దీంతో నాగేంద్రబాబు చైర్మన్గా ఎన్నిక అవుతారని ఆ ప్యానల్ వర్గాలు భావిస్తున్నాయి. ఓట్ల లెక్కింపులో తీవ్రమైన జాప్యం జరగడంతో పొద్దు పోయే వరకు కూడా తుది ఫలితం వెల్లడి కాలేదు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం ఎన్నికల అధికారి తుది ఫలితాలు వెల్లడించారు. డైరెక్టర్లుగా విజయం సాధించిన వారు వీరే గాదె మహేష్, శీలం నాగేంద్రబాబు, ఐతనబోయిన వెంకన్న, వేముల గోపి, శీలం లక్ష్మయ్య, గుండ్లపల్లి రామారావు, పిట్టల రామయ్య, రెడ్డి బోయిన ఉపేందర్ ఎన్నికల అధికారి వి.ఇందిరా గెలిచిన డైరెక్టర్లకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా టౌన్ ఎస్ఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా ముగిసాయి.





# టియుడబ్ల్యూజే నల్లగొండ డివిజన్ కమిటీ ఎన్నిక..

### అధ్యక్షుడు గా వంగాల శ్రీనివాసరెడ్డి.







నల్గొండ మే 4,(ప్రజాజ్యోతి ): నలగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే,ఐజెయు జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షుడు, గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పులిమామిడి మహేందర్రెడ్డి, ల సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ డివిజన్ టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి), కత్తుల యాదగిరి (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా ఉయ్యాల లింగయ్య (ఆంధ్రప్రభ), చింత యాదగిరి (లోకల్ గైడ్ తెలంగాణ), తల్లమల దశరథ (ప్రజాపక్షం) సహాయ కార్యదర్శులుగా సయ్యద్ (మనం), కట్ట సుధాకర్ (ఈనాడు), కోశాధికారిగా సోమచంద్రశేఖర్ (మనసాక్షి), ల తో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘ పటిష్టత తో పాటు జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పోరాడుతామన్నారు, అలాగే జర్నలిస్టుల ఐక్యత కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తామన్నారు.

## వైన్స్ నిర్వాహకులకు ముందస్తు సమాచారం

కోదాడ టౌన్, జూన్ 4( ప్రజా జ్యోతి):

కోదాడకేసు నమోదైన వైన్ షాపును నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రముఖులు మిర్యాల నాగేశ్వరరావు, సయ్యద్ బాబా మండిపడ్డారు. గురువారం కోదాడ ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

?ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న స్వాగత్ వైన్స్‌పై గత నెల చివరలో కేసు నమోదైనా యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీల కోసం వస్తున్న విషయం తెలుసుకున్న ముందస్తుగా వైన్ షాప్ నిర్వాహకులకు సమాచారం ఇచ్చి షాపును మూసివేయించారని ఆరోపించారు. ఉన్నతాధికారుల తనిఖీలకు సహకరించకుండా, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, సదరు వైన్స్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# రాజాపేట మండలం లో మూడు కేంద్రాల్లో పూర్తి ధాన్యం కొనుగోలు..



రాజాపేట, జూన్ 4 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలంలోని 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరణ వేగవంతం కావడంతో మూడు కేంద్రాలలో నూరు శాతం ధాన్యం కొనుగోలు కాగా మరో ఆరు కేంద్రాలలో మూడు రోజుల్లో పూర్తి ధాన్యం కొనుగోలు కానుంది. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతోపాటు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కృషి కి రేణిగుంట పిఎసిఎస్ సీఈవో సిల్వర్ శేఖర్ ప్రత్యేక సహకారం అందించడంతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు మరింత వేగం పుంజుకుంది. సమభవన సంఘాల ఆధ్వర్యంలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుండగా ఇప్పటివరకు ఒక లక్ష పదివేల బస్తాల ధాన్యం సేకరించగా మరో 20 వేల బస్తాల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. రఘునాథపురం, బసంతాపురం గ్రామాలలోని మహిళా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూడు రోజుల్లో పూర్తి ధాన్యం సేకరణ కానుంది. అదేవిధంగా పిఎసిఎస్ ద్వారా కొనసాగుతున్న 14 ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు పుట్టగూడెం, మొల్లగూడం, కాల్వపల్లి గ్రామాలలోని పూర్తి ధాన్యం కొనుగోలు రైతుల నుండి జరగగా మరో నాలుగు గ్రామాలు అయిన చల్లూరు, పాముకుంట, లక్ష్మక్క పల్లి, సోమవారం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు మూడు రోజుల్లో పూర్తికానుంది. పిఎసిఎస్ ద్వారా ఇప్పటివరకు 3 లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు కాగా మరో 25 వేల బస్తాల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాల్సి ఉంది. ధాన్యం కొనుగోలుకు అవసరమైన నిల్వ గోదాము హమాలీ సమస్య లారీల విషయాలలో తహసిల్దార్ ప్రదీప్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సమస్య ఏర్పడిన చోట పరిష్కారం చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు.

# సర్పంచ్ తల్లి జ్ఞాపకార్థంగా స్థలం కొని గ్రామ ప్రజలకు అంకితం

**శూన్యపహాడ్ సర్పంచ్ నిమా నాయక్**

**పాలకీడు, జూన్ 4(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండలం శూన్య పహాడ్ గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థల సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ రామావత్ నీమా నాయక్ కుటుంబం ఉదారంగా ముందుకొచ్చింది. గ్రామంలో మహిళల సాధికారత కోసం నిర్మించనున్న స్త్రీ శక్తి భవనం, అలాగే భవిష్యత్తులో ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే ఇతర ప్రజా ఉపయోగ భవనాల నిర్మాణానికి స్థలం అవసరమని గుర్తించిన సర్పంచ్ రామావత్ నీమా నాయక్, తన తల్లి రామావత్ కమిలి



జ్ఞాపకార్థంగా సుమారు 20 కుంటల స్థలాన్ని 7 లక్షలకు కొనుగోలు చేసి గ్రామానికి దానంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సర్పంచ్ కుటుంబం చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గ్రామాభివృద్ధి కోసం వ్యక్తిగతంగా స్థలం కొనుగోలు చేసి దానంగా ఇవ్వడం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ స్థలంలో భవిష్యత్తులో మహిళా సంక్షేమం, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ ప్రభుత్వ భవనాలు నిర్మించే అవకాశాలు ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. సర్పంచ్ రామావత్ నీమా నాయక్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం అవసరమైన ప్రతి కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని, తల్లి జ్ఞాపకార్థంగా ఈ స్థలాన్ని గ్రామ ప్రజలకు అంకితం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధికి దోహదపడటంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# పొట్టిమర్రి బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపాలు : మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ

రాజాపేట, జూన్ 4: (ప్రజా జ్యోతి )రాజాపేట మండలంలోని పొట్టిమర్రి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో తీవ్ర నాణ్యత లోపాలు చోటుచేసుకుంటున్నాయని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ ఆరోపించారు. ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ బ్రిడ్జి నిర్మాణంలో నిబంధనలను పక్కనపెట్టి పనులు నిర్వహిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గురువారం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ

నిర్మాణంలో ఉపయోగించాల్సిన నాణ్యమైన సిమెంట్, కంకర, ఇసుక, గేజ్ స్టీల్ రాడ్లు సరైన ప్రమాణాలతో వినియోగించడం లేదని ఆయన పేర్కొన్నారు. పనుల్లో సాంకేతిక నిబంధనలను పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో బ్రిడ్జి మన్నికపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రతకు సంబంధించిన అంశంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు.

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో నాణ్యతను పక్కనబెట్టడం సరికాదన్నారు. బ్రిడ్జి నిర్మాణం అనేది సాధారణ పని కాదని, వేలాది మంది ప్రజలు నిత్యం వినియోగించే మౌలిక వసతి అని గుర్తుచేశారు. నాసిరకం పనులు జరిగితే భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదన్నారు.

సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, పనుల ప్రతి దశను పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే సాంకేతిక నిపుణులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిర్మాణ నాణ్యతను పరీక్షించాలని సూచించారు. పనుల్లో లోపాలు ఉన్నట్లు తేలితే కాంట్రాక్టర్‌తో పాటు బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల సొమ్ముతో చేపడుతున్న పనులు ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా ఉండాలని, నాసిరకం నిర్మాణాలకు తావివ్వకూడదని అన్నారు.

"అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం కాదు. నాణ్యతతో కూడిన నిర్మాణాలను ప్రజలకు అందించడమే నిజమైన అభివృద్ధి. పొట్టిమర్రి వాగు బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న లోపాలను వెంటనే సరిదిద్దాలి. లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం" అని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ హెచ్చరించారు.

స్థానిక ప్రజలు కూడా బ్రిడ్జి నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి, నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అంకతి సుదర్శన్ కుటుంబానికి గొంగిడి సునీత పరామర్శ

రాజాపేట జూన్ 4 (ప్రజా జ్యోతి )రాజాపేట మండలం సీనియర్ బీఆర్ ఎస్ నాయకులు అంకతి సుదర్శన్ మృతి చెందగా కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడీ సునీత మహేందర్ రెడ్డి బుధవారం సాయంత్రం పరామర్శించారు. మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జల సాధన సమితి కన్వీనర్ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బేడిద వీరేశం, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సందెల వెంకటేశం, అంకతి నర్సయ్య, గజ్జెల్ల రాజు లు ఉన్నారు.



# గొర్రెల కాపరి కుటుంబానికి సానుభూతి తెలిపిన కురుమ సంఘం

**రాజాపేట, జూన్ 4 (ప్రజా జ్యోతి )**

గొర్రెల మేత కోసం గుంటూరు జిల్లాకు వెళ్లి తిరిగి వస్తుండగా డిండి మండలం ఎర్రగొండపాలెం సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగర్ కర్నూల్ జిల్లా కోదూరు మండలానికి చెందిన చిటకొండ ఎల్లయ్య మృతి చెందగా 3 డీసీఎంలలో సుమారు 200 గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని రాజపేట మండలం కురుమ సంఘం నాయకులు సంతాపం తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ఏదో రకంగా గొర్ల కాపర్ల కు



గొర్రెల మందలపై కుక్కల దాడులు అలాగే పిడుగుపాటుకు పాముకాటుకు మృత్యువుకు గురవుతున్నారన్నారు . రాష్ట్ర ప్రభుత్వం గొర్లకాపర్లు ప్రమాదాలకు గురికాకుండా ప్రభుత్వం తరఫున వచ్చే సదుపాయం కల్పించి గొర్ల కాపరులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలోగౌర బక్కయ్య,కర్రె వెంకటేష్,రేగు సిద్ధులు,చిన్నం బాలరాజు,రేగు శ్రీశైలం,పోసుకొండ బాబు,గవ్వల భారత్, వట్టిపల్లి రాములు, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత.. కేసు నమోదు..



**నూతనకల్.. జూన్ 04 (ప్రజా జ్యోతి):**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ వి నారాయణ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి ఉదయం 9:30 సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు, మధ్యాహ్నం 1:30 సమయంలో 2 ట్రాక్టర్లను పట్టుకొని ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెడ్ కానిస్టేబుల్ నారాయణ హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనుల వద్ద ఘనంగా యెల్లంల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరు, జూన్ 5(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని చామపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు యెల్లంల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు



తెలియజేశారు. యెల్లంల సంజీవరెడ్డి ప్రజా సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కూలీలు కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన దీర్ఘాయుష్షు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొని సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..!

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలి

## – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 04,( ప్రజాజ్యోతి ):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి



ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని బంగారుగడ్డ, తాళ్లగడ్డ లలో పర్యావరణ వారోత్సవాల ప్రత్యేక సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా



పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయిలో వార్డులు, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకుని వార్డులలోని ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ప్రతి పౌరుడు తమ ఇళ్లలో పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆయా వార్డుల పరిధిలోని పూడికతీత పనులను, నీటి నిల్వలు లేకుండా చేయటం, దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగంతోనే పరిశుద్ధ సమస్యలు ఎక్కువవుతున్నాయని, ప్లాస్టిక్ రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని, తడి పొడి చెత్తలను వేరువేరుగా మునిసిపాలిటీ సిబ్బందికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు జావీద్, బంటు పద్మ లక్ష్మీనారాయణ, వార్డ్ అధికారులు నాయకులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు జిలుగు విత్తనాలు పంపిణీ..

నూతనకల్... జూన్ 04 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సబ్సిడీ జిలుగు విత్తనాలను గురువారం పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందించే జిలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకొని భూసారాన్ని పెంచి అధిక దిగుబడి పొందాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్



రెడ్డి సీఈవో సమ్మెట వెంకన్న ఏఈఓ లు సాయి ప్రసాద్ పావని సిబ్బంది గణేష్ రజిత రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం

**–హుజూర్ నగర్‌కు అత్యాధునిక బస్టాండ్..**

**–స్థల పరిశీలన చేసిన ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి**

**హుజూర్ నగర్,జూన్ 4(ప్రజా జ్యోతి):**

ప్రతి పల్లెకు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో మూడు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయు నూతన బస్టాండ్ స్థలమును గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్ నగర్‌లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన నూతన బస్టాండ్ నిర్మాణానికి సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, 3వ వార్డు



కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, కంట్రోలర్‌తో పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కెనాల్ లైనింగ్ పనుల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

నల్గొండ జూన్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఏఎంఆర్పీ హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనుల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కనగల్ మండలం, రేగట్ల వద్ద ఏ ఎం ఆర్ పి కెనాల్ లైనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కంపల్లి నుంచి మూసీ వరకు సుమారు 67 కిలోమీటర్ల మేర కెనాల్ లైనింగ్ పనులు చేపట్టడం జరుగుతున్నదని, ప్రాజెక్టు పనులను నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు కలెక్టర్‌కు వివరించారు. పనుల కారణంగా కొంతకాలం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులతో ముందస్తుగా అవగాహన సమావేశాలు నిర్వహించి పూర్తి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. అలాగే గ్రామాల వారీగా సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యలు తలెత్తకుండా లైనింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ నాయక్, ప్రాజెక్టు మేనేజర్ అభిషేక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జితేందర్, డి ఈ సంపత్, ఏఈలు సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేధలకు వరం లాంటిది: నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు,జూన్ 04(ప్రజాజ్యోతి)

:నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేధలకు వరం లాంటిదని లబ్ధిదారు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలంలోని పార్వతీపురం గ్రామానికి చెందిన ములక్కల అనంత లక్ష్మి కీ రూ. 66వేలు లబ్ధిదారులకి చెక్కును పంపిణీ చేశారు . అదేవిధంగా అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేదవారు నాణ్యమైన వైద్యం పొంది వారికి అయినా ఖర్చుని ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పొందొచ్చని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్వతీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సలహాదారుడు అంకతి గిరి , పార్వతీపురం గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.





# లైన్మెన్ యాదగిరి జన్మదిన వేడుకలు



ఆలేరు జూన్ 4 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఒకడు వాడు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ ఆధ్వర్యంలో గురువారం లైన్మెన్ జంగా యాదగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట టీఆర్ఎస్ భారీ ధర్నా

## – జెండా గద్దె కూల్చివేతపై విక్రాంత్ రెడ్డి, బాలు నాయక్ మండిపాటు

నాగార్జునసాగర్ జూన్ 4 ప్రజా జ్యోతి

నాగార్జున సాగర్ నందికొండ పట్టణంలో పైలాన్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీకి చెందిన జెండా గద్దెను గురువారం నందికొండ మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే కూల్చి వేశారని ఆ పార్టీకి చెందిన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, టీఆర్ఎస్ నాయకులు,నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్,విక్రాంత్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి,నందికొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదే స్థలంలో ఇతర రాజకీయ పార్టీల జెండా గద్దెలు యథాతథంగా ఉన్నప్పుడు,కేవలం టీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఎందుకు కూల్చేశారని కమిషనర్ పై ఆరోపణలు చేశారు,ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఇన్‌చార్జ్ బాలు నాయక్,నాగార్జున సాగర్ అబ్జర్వర్,బొడ్డుపల్లి లింగం,దేవరకొండ ఇన్‌చార్జ్ శివ నాయక్,నల్గొండ ఇన్‌చార్జ్ డి. సరిత,నల్గొండ అబ్జర్వర్,బొల్లంపల్లి సందీప్ ముఖ్య నాయకులు,ఉమామహేశ్వరి, సోమయ్య,కిషోర్, మంగ్యా,సైది,చందర్, భామిని,చతు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**చండూరు జూన్ 4(ప్రజా జ్యోతి):-**

మండలంలోని చొప్పరవారిగూడెంలో బుధవారం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన చొప్పరి చందు కుటుంబాన్ని బిఆర్ఎస్ చండూరు మండల నాయకులు గురువారం పరామర్శించినారు. ఈ సందర్భంగా చేతికి అందిన కొడుకు అకస్మాత్తుగా మరణించడం పట్ల శోకసముద్రంలో మునిగిపోయిన వారి తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఓదార్చినారు. అనంతరం కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, యువజన విభాగం మండల అధ్యక్షులు, ఉజ్జిని అనిల్ రావులు 30,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పరి శంకర్, గ్రామ సర్పంచు జాల వెంకన్న, లింగస్వామి, సత్తయ్య, రమేశ్, వెంకన్న, అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో దీదీకి మరో షాక్? 20 మంది ఎంపీలు..

**ఇంటర్నెట్ డెస్క్:**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఇటీవల కనిపించిన దృశ్యాలు పార్లమెంటులో కూడా పునరావృతం కానున్నాయా? టీఎంసీ ఎంపీలు కూడా తిరుగుబాటు బావుటా ఎగరవేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీఎంసీకి చెందిన సుమారు 20 మంది ఎంపీలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే ఈ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఉన్నతస్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.తృణమూల్‌కు లోక్‌సభలో 28 మంది ఎంపీలు, రాజ్యసభలో 13 మంది ఎంపీలు ఉన్నారు. పార్లమెంటులో ఎంపీల సంఖ్యాపరంగా టీఎంసీ రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు వేదికగా టీఎంసీ చీలిపోతే పార్లమెంటులో ప్రతిపక్షం ప్రభావం గణీయంగా తగ్గుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కనిపించిన సీన్ రాబోయే కొన్ని రోజుల్లో పార్లమెంటులో కూడా కనిపిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. టీఎంసీ రెబల్ వర్గం బలం మరింత పెరుగుతుందని అంటున్నారు. ప్రస్తుతం తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తమ పార్టీ ఎన్నికల గుర్తు, పార్టీ పేరును కాపాడుకునే పనిలో నిమగ్నమైనట్టు మీడియాలో వార్తలు వెలువడ్డాయి.టీఎంసీకి రాష్ట్రంలో 80 ఎమ్మెల్యేలు ఉండగా రుతుబ్రత బెనర్జీ నేతృత్వంలో 58 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగరేసిన విషయం తెలిసిందే. అసెంబ్లీలో తామే అసలైన టీఎంసీ అని రుతుబ్రత స్పష్టం చేయడంతో ఆయనకు ప్రతిపక్ష నేత హోదా దక్కింది.

# వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జూన్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధుల కేసులు జిల్లాలో నమోదు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మానవ వనరులు, మెడికల్ కాలేజీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), సబ్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జనరల్ హాస్పిటల్, నర్సింగ్ కాలేజీల పనితీరు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, పారామెడికల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి అనుమానిత కేసులను వెంటనే వైద్య కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

జిల్లాలో డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కిట్ల కొరత లేకుండా అన్ని పీహెచ్‌సీలు, ఆరోగ్య కేంద్రాలకు తగినన్ని కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు.

రైస్ మిల్లులు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా పట్టణ స్లమ్ ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని, చేపట్టిన కార్యక్రమాలపై ప్రతిరోజూ నివేదికలు అందించాలని ఆదేశించారు. హెచ్‌ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను ఎన్జీవోల సహకారంతో నిర్వహించాలని, అలాగే క్షయవ్యాధి (టీబీ) కేసులు పెరగకుండా విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

సబ్ సెంటర్లలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, డీ-అడిక్షన్ సెంటర్, టీచింగ్ హాస్టళ్లు, ఏరియా ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు మెరుగైన సేవలు అందించి సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. జూన్ 14, 15 తేదీలలో కళాశాలల్లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, విద్యుత్, మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేయాలని, ప్రభుత్వ వైద్యులు విధులకు సకాలంలో హాజరయ్యేలా పర్యవేక్షించాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, డిసిహెచ్‌ఓ మాతృనాయక్, జిల్లా ప్రభుత్వప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, ఆస్పత్రి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి బి పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.



